విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారీగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell:9247819181, 8309605189




TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA


హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల మంగళవారం 2 జులై 2024 పేజీలు : 4 వెల : రూ.2


## రేషన్ కార్డులను తగ్గింపు సాధ్యమా!

- ఈ నిర్ణయం కాంగ్రెస్ ప్రభుత్వానికి కత్తి మీద సామే అవుతుంది
- పెండింగ్‌లో ఉన్న సుమారు 15 లక్షల దరఖాస్తులు
- కేవలం ఒక్క హైదరాబాద్ జిల్లాలోనే లక్షకు పైగా కార్డులు రద్దు
- అది ప్రభుత్వంపై వ్యతిరేకతకు దారి తీస్తుంది




డెస్క్ మన వార్త : అర్హులందరికీ రేషన్ కార్డులు, ప్రభుత్వ పథకాలు అందజేస్తామని, అలాగే అనర్హులకు రేషన్ కార్డులు తొలగిస్తామని ఇటీవల తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. కానీ రాష్ట్రంలో ఇప్పటికే 90 లక్షలకు పైగా రేషన్ కార్డులు ఉన్నాయి. మరో 10 నుంచి 15 లక్షల రేషన్ కార్డుల దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు కూడా రేషన్ కార్డే ఆధారమవుతుంది కాబట్టి రేషన్ కార్డులను ఎంత తక్కువగా తొలగించినా సరే అది ప్రభుత్వ వ్యతిరేకతను పెంచుతుంది. కాబట్టి అనర్హత పేరుతో ఎన్నికార్డులను తొలగించాలో నిర్ణయించడం.. కాంగ్రెస్ ప్రభుత్వానికి కత్తి మీద సామే అవుతుంది. అర్హులకు న్యాయం చేయాలంటే కాంగ్రెస్ ఆ మాత్రం ధైర్యం చేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వాటి అమలుకు కసరత్తు ప్రారంభించింది. 2023 డిసెంబర్ 28 నుంచి 2024 జనవరి 6వ తేదీ వరకు ప్రజా పాలన పేరిట గ్రామ, పట్టణ, వార్డుల్లో కార్యక్రమాలు నిర్వహించి అభయహస్తం పేరిట దరఖాస్తులను స్వీకరించింది. దీంతో పాటు కొత్త రేషన్ కార్డుల కోసం సైతం దరఖాస్తులను తీసుకున్నది. ఇందులో సుమారు పది లక్షల మంది వరకు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే మరో ఐదు లక్షల దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. దీంతో సుమారు 15 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తున్నది. కొత్త వాటిని జారీ చేస్తే రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య కోటి దాటే అవకాశముంది.

## కేసీఆర్ రిట్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు



హైదరాబాద్ **మన వార్త** : జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ఏర్పాటుపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కే చంద్రశేఖర్ రావు (కేసీఆర్) దాఖలు చేసిన రిట్ పిటిషన్ ను హైకోర్టు రద్దు చేసింది.. కేసీఆర్ రిట్ పిటిషన్ విచారించిన ధర్మాసనం దానిని డిస్మిస్ చేస్తూ తీర్పునిచ్చింది.. ప్రభుత్వ వాదనతో ఏకీభవించిన కోర్టు.. ఈనిర్ణయం తీసుకుంది. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, థర్మల్ ప్లాంట్లపై విచారణకు ఆదేశిస్తూ ఇటీవల ప్రభుత్వం జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ను ఏర్పాటు చేసింది.. ఆ కమిషన్‌ను సవాల్ చేస్తూ కేసీఆర్ వేసిన పిటిషన్ వేయగా.. చీఫ్ జస్టిస్ బెంచ్ దానిని తోసిపుచ్చింది.. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. కమిషన్ ఏర్పాటులో కోర్టులో కలుగజేసుకోలేవని.. 15 మంది సాక్ష్యులను ఇప్పటి వరకు విచారించినట్లు ఏజీ వాదనలు వినిపించారు. విచారించిన వారిలో ట్రాన్స్‌కో, జెన్‌కో అధికారులున్నారని.. – ప్రభాకర్‌రావును కూడా విచారించామని తెలిపారు. కేసీఆర్‌కు కమిషన్ ఏప్రిల్‌లో నోటీసులు జారీ చేసిందని.. పార్లమెంట్ ఎన్నికల కారణంగా సమయం కావాలని చెప్పారన్నారు. జూన్ 30 వరకు కమిషన్‌కు గడువు ఉందని.. జూన్ 15న విచారణకు రావాలని కమిషన్ కోరిందని తెలిపారు. జగదీష్ రెడ్డి నుంచి సైతం కమీషన్ వివరాలు సేకరించిందన్నారు. కేసీఆర్ వేసిన పిటిషన్‌పై వాదోపవాదాలు విన్న తర్వాత దానిని హైకోర్టు డిస్మిస్ చేసింది. ఈ పిటిషన్‌పై శుక్రవారమే వాదనలు ముగిసాయి. మాజీ సీఎం కేసీఆర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ కౌన్సిల్ ఆదిత్య సోంది వాదనలు వినిపించారు. ప్రస్తుత విచారణ అంతా పొలిటికల్ ఎజెండాతోనే జరుగుతోందని, కమిషన్ తీరూ అలాగే ఉందంటూ ఆక్షేపించారు. ప్రెస్‌మీట్‌లో జస్టిస్ నర్సింహారెడ్డి వ్యాఖ్యలు ఏకపక్షంగా ఉన్నాయంటూ కోర్టు దృష్టికి తెచ్చారు. అటు.. తెలంగాణ ప్రభుత్వం తరపున ఏజీ వాదించారు. నరసింహారెడ్డి కమిషన్ ఎక్కడా పక్షపాత ధోరణితో వ్యవహరించలేదని, కేసీఆర్ పిటిషన్‌కు విచారణ అర్హత లేదని ఏజీ వాదించారు. నిబంధనల ప్రకారమే కమిషన్‌కు నోటీసులు పంపిందన్నారు. అటు.. కమిషన్ విచారణ జరిపితే తప్పేముందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. కమిషన్ రిపోర్టు వస్తే అసెంబ్లీలో చర్చించవచ్చు కదా అని అభిప్రాయపడింది. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత.. కేసు మెరిట్స్‌లోకి పోకుండా పిటిషన్ విచారణ అర్హతపై తీర్పును రిజర్వ్ చేసి తెలంగాణ హైకోర్టు ఇవాళ తీర్పునిచ్చింది.

## ఎనిమిది మంది ఐపీఎస్ అధికారుల బదిలీ




హైదరాబాద్ **మన వార్త** : తెలంగాణలో ఎనిమిది మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం సోమవారం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. భద్రాచలం కొత్తగూడెం ఓఎస్‌డీగా పరితోష్ పంకజ్, సిరిశెట్టి సంక్రీత్ గవర్నర్ ఏడీసీగా, ములుగు ఓఎస్‌డీగా గీతే మహేశ్ బాబాసాహేబ్‌ను నియమించింది. సౌత్ ఈస్ట్‌జోన్ డీసీపీగా పాటిల్ కాంతిలాల్ సుభాష్, భద్రచాలం ఏఎస్పీగా అంకిత్ కుమార్ శంఖవార్, భైంసా ఏఎస్పీగా అవినాశ్‌కుమార్, వేములవాడ ఏఎస్పీగా శేషాద్రినిరెడ్డి, ఏటూరు నాగారం ఏఎస్పీగా శివం ఉపాధ్యాయను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గత నెలలో ప్రభుత్వం పెద్ద ఎత్తున బదిలీలు చేసిన విషయం తెలిసిందే. పలు జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది.

# అమల్లోకి
## భారతీయ న్యాయ సంహిత


FIRST INFORMATION REPORT
(Under section 173 and 176 BNSS)
T.S.P.M. Orders 470,500
1. District Hyderabad P.S. CHARMINAR Year 2024 FIR No. 144/2024 Date 01-07-2024
2. Acts & Section(s): 281 BNS,80(a),177 MV ACT
3. a) Occurrence of Offence: Day Monday Date & Time From 30-06-2024 23:00:00
Date & Time To 01-07-2024 01:00:00 Prior To Time Period 1


– హైదరాబాద్‌లో తొలి కేసు నమోదు

హైదరాబాద్ : భారతీయ న్యాయ సంహిత నేటి నుంచి దేశంలో అమల్లోకి వచ్చింది. దీని కింద పలు రాష్ట్రాల్లో కేసులు నమోదయ్యాయి. వేర్వేరు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు స్థానిక పోలీసులు. తెలంగాణలోనూ ఇది కార్యరూపం దాల్చింది. హైదరాబాద్‌లో తొలి కేసు నమోదైంది. భారతీయ శిక్షాస్మృతికి ప్రత్యామ్నాయంగా కేంద్ర ప్రభుత్వం భారతీయ న్యాయ సంహితను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. గత ఏడాదే అది పార్లమెంట్ ఆమోదం పొందింది. చట్ట రూపాన్ని దాల్చింది. దీనితో– నేటి నుంచి ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో భారతీయ న్యాయ క్రిమినల్ ప్రొసీజర్‌కు బదులుగా నాగరిక్ సురక్ష సంహిత అమలువుతుంది ఇప్పటి నుంచి. కొత్త చట్టం కింద హైదరాబాద్‌లో తొలి కేసు నమోదైంది. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్ సౌత్ జోన్ పరిధిలోని చార్మినార్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ 144/2024ను నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 281, మోటార్ వెహికల్ యాక్ట్‌లోని 80 (ఏ) కింద ఈ కేసును రిజిస్టర్ చేశారు చార్మినార్ పోలీసులు. మధ్యాహ్నం ఒంటిగంటకు కేసు రిజిస్టర్ అయినట్లు పోలీసులు తమ ఎఫ్ఐఆర్ కాపీలో పొందుపరిచారు. దీనికి సంబంధించిన వివరాలను తెలంగాణ పోలీస్ డైరెక్టర్ జనరల్ రవి గుప్తా వెల్లడించారు.ట


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## జబ్బులతో జాగ్రత్త..!?




డెస్క్ మన వార్త : వర్షాకాలంలో డెంగ్యూ, న్యుమోనియా, మలేరియా, వాంతులు, విరోచనాలు, కామెర్లు వంటి ఎన్నో జబ్బులు విజృంభిస్తుంటాయి. చాలా వరకు ఇవి మామూలుగా తగ్గిపోయే సీజనల్ వ్యాధులే. అయినా కొందరికి ప్రమాదకరంగానూ మారొచ్చు. మధుమేహం, అధిక రక్తపోటు వంటి జబ్బులతో బాధపడే వారికి, వృద్ధులకు, పిల్లలకు, గర్భిణులకు కొన్నిసార్లు ప్రాణాంతకంగానూ పరిణమించవచ్చు. కాబట్టి వానాకాలంలో దోమలు విజృంభణ, బెడద నుంచి బయట పడటానికి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత చాలా అవసరం. కనీస జాగ్రత్తలు తప్పనిసరి అవసరం. ఈ కాలంలో వాతావరణం మారడమే కాదు కలుషితమయ్యే నీరు, ముసురుకొచ్చే దోమల దండుతో వచ్చే జబ్బులు చాలా ఎక్కువ. పైగా, అప్పటికే ఉన్న కొన్ని జబ్బులు తీవ్రం కావచ్చు. ఈ కాలంలో వచ్చే ఇన్ఫెక్షన్లను నిర్లక్ష్యం చేస్తే, సరైన చికిత్స తీసుకోకపోతే తీవ్రమయ్యే ప్రమాదం ఉందని గమనించాలి. రోజుల తరబడి విరామం లేకుండా వర్షాలు కురుస్తుండడంతో వరద నీటి ద్వారా నీటి వనరులు కలుషితమవుతాయి. డ్రైనేజీ వ్యవస్థ స్తంభించడంతో మురుగు నీటిలో దోమలు పెరుగుతాయి. తాగునీరు కలుషితమవుతుంది. వర్షాకాలం ప్రవేశిస్తున్న తరుణంలో ఇలాంటి పరిణామాలు పరిపాటే?. ఈ కాలంలో ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖలను అప్రమత్తపర్చాల్సి ఉంది. ఎందుకంటే ఆ కలుషితమైన నీరు తాగడం, దోమల విజృంభించిన వాతావరణ పరిస్థితుల మూలంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఒక్కొక్కసారి గూడాలకు గూడాలే డెంగ్యూ ఫీవర్, గ్రామాలకు గ్రామాలే వ్యాధులతో మంచం పట్టిన రోజులు చాలా ఉన్నాయి. ఇవి జిల్లా కేంద్రాలకు దూరంగా ఉండటంతో నాణ్యమైన వైద్య సేవలు సత్వరమే అందించడం కష్టం. ముందస్తు జాగ్రత్త చర్యలే తక్షణ రక్షణ. భారత్‌కు చెందిన ఒక అంకుర సంస్థ వినూత్న ఆలోచనతో ముందుకు వచ్చింది. ఇది ఈ రాత్రికి రాత్రే జరిగే పని కాకపోయినప్పటికీ మురుగు నీరు నిల్వలేని, దోమల జాడే లేని సమాజాన్ని ఏర్పర్చడానికి చిత్త శుద్ధితో వ్యవహరించాల్సి ఉంది.

## డ్రగ్స్ ను పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు



**జహీరాబాద్, జులై 1( మన వార్త ప్రతినిధి):** డ్రగ్ కలిగి ఉన్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు జహీరాబాద్ ఎక్సైజ్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి మీడియాకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. డిప్యూటీ కమీషనర్ జె హరికిషన్, అసిస్టెంట్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మద్య నిషేధ అబ్కారీ అధికారి సంగారెడ్డి ఆదేశాల మేరకు జులై 1 సోమవారం ఉదయం 8 గంటల సమయంలో ప్రోహిబిషన్ ఎక్సైజ్ చెక్ పోస్ట్ చిరాగ్ పల్లి వద్ద డిటిఎఫ్ సంగారెడ్డి ఎస్ హెచ్ఓ జహీరాబాద్, చెక్ పోస్ట్ సిబ్బంది తనిఖీ చేస్తుండగా గోవా నుండి హైదరాబాద్ కు వెళ్ళే వైఆర్ఎల్ ఓల్వో ట్రావెల్స్ బస్సు నంబర్ యంహెచ్ 12 డబ్లుజే 1334 ను ఆపి తనిఖీ చేయగా, అందులో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తి వద్ద 1.76 గ్రాము (యండియంఎ )మిథైల్ ఎడియోక్సీ మెథాంఫేటమిన్ ఎక్టసీ సింథటిక్ డ్రగ్ కలిగి ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఇ జగన్నాథ్ (30) తండ్రి నాగేశ్వర్ రావు, ఓసి సామాజిక కులం, ప్రైవేట్ ఉద్యోగి, నివాసం శ్రీరాంనగర్ కాలనీ సంగారెడ్డి గా నిదిత వ్యక్తిని గుర్తించారు. అతని వద్ద లభించిన డ్రగ్, ఫోన్ సీజ్ చేసి, అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు టీ శ్రీనివాస్ రెడ్డి ప్రోహిబిష అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జహీరాబాద్ తెలిపారు. లభించిన డ్రగ్ విలువ (121120:00) ఒక లక్ష ఇరువై ఒక్కవేయి ఒక వంద ఇరువై రూపాయలు ఉంటుందన్నారు. తనిఖీ చేసిన వారిలో దుబ్బాక శంకర్ ఎస్ఐ టాస్క్ ఫోర్స్ సంగారెడ్డి, మల్లికార్జున్ బాబు ఎస్ఐ చెక్పోస్ట్, ఎస్ఐ లు రమేష్, కానిస్టేబుల్ లు అనుదీప్, శంకర్ ఆర్ మోహన్ సురేశ్ భవాని ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ ల బాధ్యత ఎవ్వరిది?



**జులై 1 సైదాపూర్ (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** గత ఆరు నెలల కిందట సర్పంచుల పదవి కాలం ముగిసాక ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు స్పెషల్ అఫీసర్లని నియమించింది ,కానీ స్పెషల్ ఆఫీసర్లు గ్రామాల పైన దృష్టి పెట్టడం లేదని గ్రామస్తులు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటి వరకు గ్రామాల్లో పారిశుధ్య పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయి .వర్షాకాలం మొదలైంది గ్రామాలల్లో డ్రైనేజీ పనులు కూడా సాగటం లేదు. డ్రైనేజీ కాలువల వెంబడి చెట్ల పొదళ్ళు మొలిచాయి. కనీసం వర్షం నీరు కూడా ప్రవహించే దుస్థితి కూడా లేదు.. కాల్వలో మట్టి చేరి దుర్గంధమైన వాసన మరియు దోమలువస్తున్నాయని కనీసం ఫాగింగ్ కూడా జరగటం లేదని గ్రామప్రజలు అంటున్నారు. ఎవరికి ఫిర్యాదు చేయాలో కూడా అర్థం కావటం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మండలంలో గల గ్రామపంచాయతీ పరిధిలోని కాలువలు డ్రైనేజీ వ్యవస్థ అంతా క్లీన్ చేసి దోమల బారినుండి కాపాడాలని మండలంలో ఉన్న పంచాయతీ ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

## 30 కిలోల గంజాయి స్వాధీనం



**-గంజాయి ని తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్.**
**-కేసు నమోదు చేసి రిమాండ్.**

పటాన్ చెరువు, జులై 1(మన వార్త ప్రతినిధి డి.రాము): రామచంద్రపురం పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ: 30.06.2024 నాడు రామచంద్రపురం పోలీస్ వారు లింగంపల్లి %శ% రోడ్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మెహిదీపట్నం వైపు నుండి పటాన్చెరు వైపు వెళ్తున్న ఒక స్కూటీ ని మరియు ఒక ఆటో ను అపి తనిఖీ చెయ్యగా ఆటో లో 30 కిలోల గంజాయి లభ్యమైంది, అట్టి ఆటో డ్రైవర్ ని విచారించగా స్కూటీ మీద వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు మరియు అతను కలిసి ఇట్టి గంజాయిని పటాన్చెరువు లో గల కార్మికులకు అధిక ధరలకు అమ్మి అధిక లాభాలు పొందుతాము అని చెప్పినాడు. వారి నుండి 30 కిలోల గంజాయి ని, 3 సెల్ ఫోన్లు మరియు ఆటో, స్కూటీ ని స్వాధీనం చేసుకొని, ఈ ముగ్గురు వ్యక్తుల పై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం - మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



**గజ్వేల్ జులై 1(మన వార్త ప్రతినిధి జీ మురళి)** డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం గజ్వేల్ ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ క్యాంప్,అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు అనంతరం డాక్టర్స్ కు సన్మానం చేసి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ అందరికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు మనకు తల్లితండ్రులు జన్మనిస్తే పునర్జన్మను ప్రసాదించేది డాక్టర్లు అని మానవ జన్మ లో ఉన్న డాక్టర్లు దైవంతో సమానం అని వారిని గౌరవించాలని అన్నారు అలాగే నూతనంగా ఎన్నికైన లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ, లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రజ్ఞ కార్య వర్గం సభ్యులను అభినందించారు

## గొల్లగూడెం నుండి స్మశాన వాటికి రోడ్డు కోసం సంతకాల సేకరణ



**. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 1 (మన వార్త ప్రతినిధి ఫాల్గుణ)**
సుజాతనగర్ మండలం గొల్లగూడెం గ్రామంలో రోడ్డు కోసం సంతకాల సేకరణ జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వీర్ల రమేష్ మాట్లాడుతూ గొల్లగూడెం గ్రామంలో స్మశాన వాటిక లేక జనాలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని గ్రామం నుండి ఎటు వెళ్లాలనఇబ్బందికరంగా ఉందని బ్రిడ్జి లేక గతంలో అనేకమంది చనిపోవడం జరిగింది చిన్న వర్షం వచ్చిన ఎటు పోలేని పరిస్థితి తక్షణమే రాఘవపురం నుండి మంగపేట వరకు రోడ్డు వేయించాలని అధికారులకు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని మాట్లాడటం జరిగింది

## క్వింటాల్ పత్తి గరిష్ట ధర రూ 7500..



**జమ్మికుంట, జూలై 01( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డుకు సోమవారం 06 వాహనాలలో 123 క్వింటాల విడి పత్తిని రైతులు విక్రయానికి తీసుకురాగ గరిష్ట ధర రూ 7,500, మోడల్ ధర రూ 7350, కనిష్ట ధర రూ 6,650 పలికింది. కాటన్ పత్తి సంచులలో ఒక్క రైతు మూడు క్వింటాల పత్తిని తీసుకురాగా గరిష్ట ధర రూ 6,050, మోడల్ ధర రూ 6050, కనిష్ట ధర రూ 6050 పలికిందని మార్కెట్ కార్యదర్శి గుగులోతూ రెడ్డి నాయక్ తెలిపారు.

## వరద నీటి ద్వారా ముంపు ప్రాంతాల్లో ఇబ్బందులు రాకుండా చర్యలు



**సిరిసిల్ల, జూలై 1, 2024: (మన వార్త ప్రతినిధి కోత్వాల్ సాయి ప్రశాంత్)**
సిరిసిల్ల పట్టణంలోని పలు ముంపు ప్రాంతాల్లో వర్షాలతో వచ్చే వరద నీటి ద్వారా ప్రజలకు ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో సిరిసిల్ల లోని శ్రీ నగర్ కాలనీ, శాంతి నగర్, పద్మనగర్లో కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ లావణ్య తో కలిసి ఆయా ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో సోమవారం ఉదయం పరిశీలించారు.పద్మనగర్ ఈటీపీ నుంచి శ్రీనగర్ కాలనీ, శాంతి నగర్ ప్రాంతాల మీదుగా మానేరులో వరద నీరు కలిసి స్థలాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. వర్షాలతో వచ్చే వరద ముంపుతో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. పక్కా ప్రణాళికతో పనులు చేయాలని ఆదేశించారు. నాళాల్లో ఎలాంటి చెత్త లేకుండా చేసి వరద నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని పేర్కొన్నారు.ఈ పర్యటనలో సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావణ్య, డీఈ ఈ ప్రసాద్, ఏఈ స్వామి, టెక్నికల్ ఆఫీసర్ వెంకటేష్, టీపీ ఎస్ లు వినయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడుని అభినందించిన డాక్టర్ వంగపల్లి




**గజ్వేల్ జులై 1(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
తెలంగాణ రాష్ట్ర గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన సర్దార్ పంజాల వెంకట్ గౌడ్ ను సోమవారం గజ్వేల్ పట్టణ కేంద్రంలోని వారి కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి అభినందించి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి లడ్డు ప్రసాదాన్ని బహుకరించారు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కాచారం దేవాలయ ఆశ్రమ వ్యవస్థాపకులు భక్తి రత్న అవార్డు గ్రహీత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. సమావేశంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జనగామ స్వామి గౌడ్ ను కూడా సన్మానించారు డాక్టర్ వంగపల్లి. ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి మాట్లాడుతూ కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి భక్త బృందం ముఖ్య నాయకుడు యువకుడు సర్దార్ పంజాల వెంకట్ గౌడ్ ను రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించిన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు నక్క కృష్ణను అభినందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా యువతను ఆకర్షించే విధంగా యువ నాయకుడికి పట్టం కట్టడం పలు స్వచ్ఛంద సేవా సంస్థలు నెలకొల్పి పేద ప్రజలకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం ముఖ్యంగా సర్దార్ పాపన్న విగ్రహాలను పలు కేంద్రాల్లో స్థాపించడానికి ముఖ్య కారకుడు పంజాల వెంకట్ గౌడ్ ఇంకెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి భక్త బృందం సభ్యులు గౌడ సంఘం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు


## యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షున్ని సన్మానించిన సజ్జద్..



**జమ్మికుంట, జూలై 01( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మహమ్మద్ సజ్జద్ ను నియమించినందుకు గాను సంతోషం వ్యక్తం చేస్తూ సోమవారం ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బివి శ్రీనివాసును సజ్జద్ కలిసి కృతజ్ఞతలు తెలి శాలువాతో సన్మానించారు. నిస్వార్థంగా పార్టీ కోసం గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న నన్ను గుర్తించి నాకు యువజన కాంగ్రెస్ బాధ్యతలు అప్పజెప్పినందుకు కాను నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరిత బాధ్యతగా పనిచేస్తానని సజ్జద్ చెప్పారు. తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి ఉన్నారు.


## 41ఏ నోటీస్ గురించి ప్రతిఒక్క పౌరుడు తెలుసుకోవాలి.

**- హై కోర్ట్ న్యాయవాది నోముల ప్రసన్న కుమార్.**



**హైదరాబాద్,జులై 1, (మన వార్త సిటీ ఇన్చార్జి భాస్కర్ చారి)** ప్రతి ఒక్క పౌరుడు నోటీస్ 41 ఏ గురించి తెలుసుకోవాలని హైకోర్టు న్యాయవాది నోముల ప్రసన్నకుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఎఫ్ఐఆర్ నమోదైన15 రోజుల లోపు ఆ ఎస్ హెచ్ ఓ ఆ నిందితుడికి 41-ఏ నోటీస్ జారీ చేస్తారు. 15 రోజులలోపు ఇవ్వలేకపోయిన కొన్ని ప్రత్యేక పరిస్థితులలో వారి ఎస్ పీ ఆమోదంతో 30 రోజుల లోపు 41-ఏ నోటీస్ జారీ చేయవచ్చు. 41-ఏ నోటీస్ అందుకున్న వ్యక్తి 3 రోజుల లోపు ఎస్ హెచ్ ఓ వద్దకు లేదా ఎస్ హెచ్ ఓ సూచించిన అధికారి వద్దకు హాజరు కావలసి ఉంటుంది. అక్కడ విచారించిన అనంతరం మీ జోక్యం లేదని ఆధారాలు ఉన్నట్లయితే మీ పేరు ఎఫ్ఐఆర్ నుంచి తొలగిస్తారు. 41-ఏ సీఆర్పీసీ ని ఎట్టి పరిస్థితుల్లోనూ బెయిల్ గా భావించడానికి వీలులేదు, నోటీస్ అందుకున్న తర్వాత కూడా తనను రిమాండ్ కు పంపే అవకాశం ఉందని నిందితుడు భావిస్తే అప్పిలేట్ కోర్ట్ ద్వారా ముందస్తు బెయిల్ ( %ూాతీఱఎఱజూ శీతీఎ దీుఱశ్రీ% ) కూడా పొందవచ్చు. అది సీఆర్పీసీ కి సెక్షన్ 41 లోని సబ్-సెక్షన్ 1 లో పొందుపరచిన క్లాజెస్ లోని చర్యలకు ఏమైనా పాల్పడే అవకాశం ఉంటుందని ఎస్ హెచ్ ఓ భావిస్తే, ఆ కేసులో ఆ నిందితుడు ఏఏ చర్యలకు పాల్పడే అవకాశం ఉందనేది రిమాండ్ రిపోర్ట్ లో పొందుపరచాలి. ఆ కారణాలు సహేతుకమైనవని కోర్ట్ భావిస్తే మాత్రమే రిమాండ్ విధిస్తుంది, లేకుంటే కోర్ట్ ఆ నిందితుడిని వదిలేస్తుంది.కొన్ని సందర్భాలలో 41-ఏ నోటీస్ ని తీసుకోకుండా నిందితుడు తనను నిందితుడని చెప్పడానికి ఆధారాలు లేనప్పుడు ఆ నోటీస్ తీసుకోకుండా పోలీసులను వెనక్కి పంపొచ్చు.

## వారు నాటుతున్నారు-వీరు నరుకుతున్నారు



**జహీరాబాద్, జూన్ 1(మన వార్త ప్రతినిధి):** ప్రభుత్వ అధికారుల అనాలోచిత పనులతో ప్రజా ధనం వృధా అవుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా వాతావరణ కాలుష్యాన్ని అరికట్టి, ప్రజలకు ప్రాణ వాయువును ఇచ్చే చెట్లను నరికివేయడాన్ని ప్రజలు తప్పుపడుతున్నారు. గత ప్రభుత్వం హరిత హారం పేరుతో రోడ్లు కు ఇరువైపున మొక్కలను నాటారు. అవి చెట్లు గా ఎదిగి ప్రజలకు చక్కటి వాతావరణాన్ని, కనుల విందును అందిస్తున్నాయి. అయితే పెరిగిన చెట్లు విద్యుత్తు తీగల కింద ఉండడంతో, గాలి వీచినప్పుడల్లా కొమ్మలు విద్యుత్తు తీగలకు తగిలి విద్యుత్తు అంతరాయం కలగడమే కాకుండా, విద్యుత్తు ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున చెట్ల కొమ్మలను నరుకుతున్నామ్మని విద్యుత్తు పట్టణ అధికారి సమాధానం ఇస్తున్నారు. అసలు విషయం గమనిస్తే, హరిత హారం కార్యక్రమంలో మొక్కలు నాటడానికి లక్షల రూపాయల ప్రజా ధనాన్ని ఖర్చు చేసి, నాటిన మొక్కలను తొలగించకుండా సరైన స్థలంలో నాటితే ప్రయోజనకరంగా ఉండేది. కానీ అధికారు నిర్లక్ష్య ధోరణితో నేరుగా విద్యుత్తు తీగల కిందే మొక్కలను నాటడం వలన, అవి పెరిగి విద్యుత్తు తీగలకు తగలడంతో కొమ్మలను తొలగించ తప్పడం లేదు. ఏది ఏమైనా అధికారులను ప్రశ్నించే ప్రజా నాయకులు లేనందున అధికారుల అవినీతికి, అక్రమాలకు అడ్డులేకుండా పోతుందని విమర్శలు వినిపిస్తున్నాయి.

## బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం..



**జమ్మికుంట, జూలై 01( మన వార్త ప్రతినిధి):**
బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన చిన్ననాటి మిత్రులు.జమ్మికుంట మండలం పెద్దంపల్లి గ్రామానికీ చెందిన ఇల్లందుల ప్రవీణ్ అనారోగ్య కారణంగా ఇటీవల అకాల మరణం చెందాడు. ఇల్లందుల ప్రవీణ్ కుటుంబానికి చిన్ననాటి మిత్రులు 15200 ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రవీణ్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమములో కిషోర్,ప్రభాకర్,ఫాశఖాదిరి,కుమార్, మాణిక్యం, రమేష్,గంగయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి 93-94 పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**గజ్వేల్ జూలై 1(మన వార్త ప్రతినిధి జీ మురళి)**విద్యార్థి దశ అనేది జీవితంలో కొంత వయసు వరకే వస్తుందని ఆ మధుర క్షణాలను ప్రతి ఒక్కరు నెమరు వేసుకోవాలని 93 94 సంవత్సర పూర్వ విద్యార్థులు మెతుకు నరసింహులు, నాగపురి రమేష్ లు అన్నారు. సోమవారం గజ్వేల్ పరిధిలో పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ ప్రతి ఒక్కరికి ఎంతో జీవితాన్ని ఇస్తుందన్నారు. అంతే కాకుండా విద్యార్థి దశలో క్రమశిక్షణ, నైపుణ్యత, సంస్కృతి, సంప్రదాయాలు, నేర్చుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను దృష్టిలో ఉంచుకొని విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు. 20 సంవత్సరాల క్రితం విద్యార్థిగా ఉన్న మేము ఆయా ఉద్యోగాల్లో వ్యాపారస్తులుగా స్థిరపడ్డామని గుర్తుకు చేసుకున్నారు. ఒకరికొకరు ఆప్యాయంగా మాట్లాడుతూ కుటుంబ సభ్యుల వ్యక్తిగత విషయాల గురించి చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ యాదగిరి,ఎండి రఫీక్, కే ప్రవీణ్, వెంకటస్వామి,వి ప్రవీణ్,వెంకన్న బాలకిషన్,బి వెంకటేష్,జి ప్రవీణ్, రవీందర్,ఏ శ్రీనివాస్,చల్ల శ్రీనివాస్,రామ్ రెడ్డి, సంతోషిమాత,పద్మ,పూర్వపు ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలలో సమావేశం..



**జమ్మికుంట, జూలై 01( మన వార్త ప్రతినిధి)**రైతు సాధికారత గురించి రైతు వేదిక లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పిఎస్ ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యంలో ఆబాది జమ్మికుంట లో గల రైతు వేదికలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రైతు బందు, రైతు భరోసా ముఖ్య ఉద్దేశం, రైతుల ఆలోచన విధి విధానాల గురించి చర్చించారు. రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, జిల్లా అధికారులు మనోజ్ కుమార్, శ్రీనివాస్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, దయ్యాల శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్లు, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ కు ఘన సన్మానం



**గంభీరావుపేట జూలై 1( మన వార్తా ప్రతినిది)** గంభీరావుపేట మండల కేంద్రంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ గ 10 సంవత్సరాలుగా పనిచేస్తున్న సాయికుమార్ బదిలీపై ముస్తాబాద్ కు వెళ్తున్న సందర్భంగా సాయికుమార్ ను సోమవారం రోజున ఏపీవో అరుణ మరియు ఉపాధి హామీ అధికారులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది, వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ సెక్రెటరీ లు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**కమలాపూర్ జులై 1 (మనవార్త ప్రతినిధి కళ్యాణ్ )** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సోమవారం రోజున కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 80 మంది లబ్దిదారులకు చెక్కులను ఇవ్వడం జరిగింది గత కొన్ని నెలలుగా ఆగి ఉన్నటువంటి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కమలాపూర్, గూడూర్, ఉప్పల్, ఉప్పులపల్లి, నేరెళ్ల, కన్నూరు, భీంపల్లి, కొత్తపల్లి, వంగపల్లి మరిపెల్లి గూడెం,శనిగరం, మాదన్నపేట, గోపాల్పూర్ గ్రామాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి కమలాపూర్ జడ్పిటిసి లాండిగ కళ్యాణి సింగిల్ విండో చైర్మన్ పేరాల సంపత్ రావు ఎంపీపీ తడక రాణి అన్ని గ్రామాల ఎంపీటీసీలు మండలంలోని గ్రామాల మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## డాక్టరేట్ పురస్కారం అందుకున్న రాపల్లి శ్రీధర్ ని సత్కరించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్



**వేములవాడ,జూలై 01(మన వార్త ప్రతిధి)**
బెంగళూరులో డాక్టరేట్ అవార్డు అందుకున్న మైవేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సేవా పురస్కార్ అవార్డు గ్రహీత ఆపత్తులో ఉన్న వారిని ఆదుకునే సున్నిత మనస్తత్వం గల మన రాపెల్లి శ్రీధర్ కి మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ తరపున సోమవారం రోజున అన్నదాన కార్యక్రమానికి ముందు శాలువాతో సత్కరించటం జరిగిందని తెలియజేస్తూ, ఇంకా ఎన్నో ఉన్నత అవార్డులు పొందాలని వేములవాడ రాజన్నను కోరుతున్నామన్నారు. డాక్టరేట్ అందుకున్న రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ గత కోవిడ్ సమయం నుంచి ఎంతో మంది పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమాలు మరియు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నేను కూడా ఈ ట్రస్టులో ఒక సభ్యుడిగా ఉండడం నా అదృష్టంగా భావిస్తున్నానని నా వంతు సహాయ సహకారాలు ట్రస్టుకు ఎల్లవేళలా ఉంటాయని నన్ను సన్మానించిన ట్రస్టు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## అందుల జీవితాల్లో వెలుగు నింపిన అమ్మ..



**-నేత్రదానంతో ఇద్దరికి చూపు**
**-అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు**
**-నేత్రాలను సేకరించిన ఎల్ వీ పీ టెక్నీషియన్ లక్ష్మణ్**

**జమ్మికుంట, జులై1(మనవార్త ప్రతినిధి )** కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో ఆ అమ్మ మృతి చెందినప్పటికీ, ఆమె చూపు మాత్రం సుజీవంగానే ఉంది. నేత్రదానంతో ఇద్దరు అంధులకు కుటుంబ సభ్యులు చూపును ప్రసాదించి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. కరీంనగర్ జిల్లా, జమ్మికుంట మండలం, మోత్కులగూడెం గ్రామ నివాసి అయిన ముక్కా స్వరూప హార్ట్ ఎటాక్ తో తెల్లవారుజామున మరణించడం జరిగింది.వారి సమీప బంధువైన వెంకన్న ,సదాశయ ఫౌండేషన్ సభ్యుడు నేత్రదానంపై అవగాహన కల్పించగా ఒప్పుకోవడంతో, కరీంనగర్ జిల్లా సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు నరహరి గారి ఆధ్వర్యంలో,వరంగల్ ఎల్ వీ పీ టెక్నీషియన్ లక్ష్మణ్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భర్త ముక్కా కృష్ణమూర్తి, కుమారుడు కోడలు శ్రవణ్ కుమార్, శిరీష లకు, కూతుర్లు అల్లుండ్లు శైలజ,రాజు,సరిత , వివేక్ లకు , అవగాహన కల్పించిన డీలర్ వెంకన్నకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు ,నరహరి,లగిశెట్టి చంద్రమౌళి, మరియు బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం..



**జమ్మికుంట, జూలై 01( మన వార్త ప్రతినిధి):** కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు 2024-25 విద్యా సంవత్సరానికి గాను పొలిటికల్ సైన్స్ మరియు క్రాప్ ప్రొడక్షన్ సబ్జెక్టులను బోధించుటకు గాను అతిథి అధ్యాపకుల (గెస్ట్ ఫ్యాకల్టీ) నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. డి.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులలో ఓసి , బిసి అభ్యర్థులు పీజీ లో 55 శాతం ఎస్సీ , ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని ,అలాగే పీహెచ్డీ, నెట్ , సెట్ అర్హత కలిగి ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ బయోడేటా మరియు విద్యా అర్హతలతో జూలై 5 సాయంత్రం నాలుగు గంటల లోపు అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. రామ్మోహన్ రావు కు తమ దరఖాస్తుల అందజేయాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## డ్రగ్స్ ను పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు



**జహీరాబాద్, జులై 1( మన వార్త ప్రతినిధి):** డిప్యూటీ కమీషనర్ జై హరికిషన్ అసిస్టెంట్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మద్య నిషేధ అబ్కారీ అధికారి సంగారెడ్డి ఆదేశాల మేరకు జులై 1 సోమవారం ఉదయం 8 గంటల సమయంలో ప్రోహిబిషన్ ఎక్సైజ్ చెక్ పోస్ట్ చెరాక్ పల్లి వద్ద డిటిఎఫ్ సంగారెడ్డి ఎస్ హెచ్ఓ జహీరాబాద్, చెక్ పోస్ట్ చెరాక్ పల్లి సిబ్బంది తనిఖీ చేస్తుండగా గోవా నుండి హైదరాబాద్ కు వెళ్ళే వైఆర్ఎల్ ఓల్వో ట్రావెల్స్ బస్సు నంబర్ యం హెచ్ 12 డబ్లుజే 1334 బస్సును ఆపి తనిఖీ చేయగా అందులో ఉన్నఅనుమానాస్పద వ్యక్తి వద్ద 1.76 గ్రాముమిథైల్ ఎడియోక్సీ మెథాంఫేటమిన్ ఎక్సటసీ సింథటిక్ డ్రగ్ కలిగి ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇ జగన్నాథ్ (30) తండ్రి నాగేశ్వర్ రావు, ఓసి సామాజిక కులం, ప్రైవేట్ ఉద్యోగి నివాసం శ్రీరాంనగర్ కాలనీ సంగారెడ్డి గా నిదిత వ్యక్తిని గుర్తించారు. అతని వద్ద లభించిన డ్రగ్, ఫోన్ సీజ్ చేసి, అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు టీ శ్రీనివాస్ రెడ్డి పి అండ్ ఇ ఇన్స్పెక్టర్ జహీరాబాద్ తెలిపారు. లభించిన డ్రగ్ విలువ (121120:00) ఒక లక్ష ఇరువై ఒక్కవేయి ఒక వంద ఇరువై రూపాయలు ఉంటుందన్నారు. తనిఖీ చేసిన వారిలో దుబ్బాక శంకర్ ఎస్ఐ టాస్క్ ఫోర్స్ సంగారెడ్డి, మల్లికార్జున్ బాబు ఎస్ఐ చెక్పోస్ట్, ఎస్ఐ లు రమేష్, కానిస్టేబుల్ లు అనుదీప్, శంకర్ ఆర్ మోహన్ సురేశ్ భవాని ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..



**– చెల్పూర్, రేగొండలో రైతులతో జరిగిన ప్రత్యేక మహాజన సభలో గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి, జూలై 01( మన వార్త ప్రతినిధి):**రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలం చెల్పూర్ తో పాటు రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయా మండలాల పీఏసీఎస్ చైర్మన్ల అధ్యక్షతన నిర్వహించిన రైతుల మహాజన సభలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం ఈ రెండు సమావేశాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా, రుణమాఫీ అమలు జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశాలల్లో పాల్గొన్న పలువురు రైతులు 5 నుండి 10 ఎకరాల లోపు భూమి కలిగి ఉన్న రైతులకు మాత్రమే ప్రభుత్వం నుండి సహాయం అందేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. రియల్ ఎస్టేట్ భూములు, పట్టా కలిగినగుట్టలకు, చెరువులకు, కుంటలకు సహాయం ఇవ్వొద్దని రైతులు కోరారు. వాస్తవంగా సాగు చేసుకునే రైతులతో పాటు కౌలు రైతులకు సహాయం చేసి, రైతు భీమాను కొనసాగించేలా చూడాలని కోరగా, ఎమ్మెల్యే స్పందిస్తూ తమ విలువైన సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

## పురుగుల మందు తాగి యువకుని ఆత్మహత్య



**శంకరపట్నం,జూలై 01(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలంలోని కరీంపేట గ్రామానికి చెందిన గుర్రం సాయిరాం(21) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులుతెలిపిన వివరాల ప్రకారం,, సాయిరాం ఇటీవల కాలంలో సింగాపూర్ లోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశాడు.జీవనోపాధి కోసం కరీంనగర్లోని ఓ బ్రాండీ షాప్ లో పనిచేస్తూ ఉండేవాడని తెలిపారు.ఆదివారం పనులు ముగించుకొని ఇంటికి వచ్చి సోమవారం ఎక్కువ జామున 5 గంటలకు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కాగా సాయిరాం ఖాళీగా ఉన్న సమయంలో లఘు చిత్రాలకు మాటలు రాసేవాడు,ఇటీవల ఓ ప్రైవేటు పాట కూడా రాశాడు,అది చాలా ప్రజాధారణ పొందింది.చిన్న వయస్సులోనే సాయిరాం మృతిని తట్టుకోలేని కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.సోమవారం పోస్టుమార్టం అనంతరం సాయంత్రం

## అంతర్జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా వేములవాడ పట్టణంలోని డాక్టర్లను సన్మానం



**వేములవాడ,జూలై 01(మన వార్త ప్రతిధి)**
సొంతవారే చేయి అందించని వేళ అన్ని తామై వారి ప్రాణాలను కూడా లెక్కచేయక మనకోసం అహర్నిశలు శ్రమిస్తున్న డాక్టర్లకు, దేశం కుల, మత భాష వయస్సుతో సంబంధం లేకుండా మనం చేతులెత్తి కాపాడమని అడిగే మనిషి ఒక్కరే అదే డాక్టర్ కావడం, దేవుడు ప్రాణం పోస్తే అట్టి ప్రాణాన్ని నిలబెట్టే డాక్టర్లకు జాతీయ వైద్యులదినోత్సం సందర్భంగా పట్టణంలోని పలువురు డాక్టర్లను మై వేములవాడ ట్రస్టు సభ్యులు డాక్టర్లకు శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ డాక్టర్ బెజ్జంకి రవీందర్ నాగుల చంద్రశేఖర్, పొలాస రాజేందర్, డాక్టర్ కళా అశోక్, గొండ ప్రసాద్ పసూల రమేష్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, గుమ్మడి కుమార్, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయి జ్ఞాన బుద్ధ పూర్ణిమ పురస్కార ప్రధానం అందుకున్న ప్రజాకవి సత్యంగౌడ్





**హుజురాబాద్, జులై1(మనవార్త ప్రతినిధి )** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి రచయిత, మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు, డాక్టర్ నాగుల సత్యం గౌడ్ కు జాతీయస్థాయి జ్ఞాన బుద్ధ పూర్ణిమ పురస్కారాన్ని అందుకున్నారు. మాజీ ప్రధాని భారతరత్న పి.వి నరసింహారావు జయంతి ఉత్సవాలు 2024 సంవత్సరంను పురస్కరించుకొని తెలుగు వెలుగు సాహితీ సంస్థ, విశ్వకర్మ వేద పురోహిత పాఠశాల వేములవాడ, శ్రీ విరాట్ విశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్, పలు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పోలోజు రాజ్ కుమార్, వివిధ సంస్థల అధ్యక్షులు సత్యగౌడ్ సామాజిక సేవలు, వారి రచనలు, ఆధ్యాత్మిక బోధనలు గుర్తించి వీరిని జాతీయస్థాయి జ్ఞాన బుద్ధ పూర్ణిమ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పురస్కారాన్ని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిలిం భవన్ లో ఆదివారం రోజున సత్యంగౌడ్ కు పట్టు శాలువా కప్పి, జ్ఞాపకను అందజేసి, గురు కిరీటాన్ని గోల్డ్ మెడల్ను దరింపజేసి, జ్ఞాన బుద్ధ పూర్ణిమ పురస్కారంతో ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పోలోజు రాజ్ కుమార్, ఆరోజు సభాధ్యక్షులు శాంతి కృష్ణ సంస్థ వ్యవస్థాపకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు రాజకుమార్ తో పాటు పలువురు ప్రముఖులు మాట్లాడుతూ...సత్యంగౌడ్ సామాజిక సేవలు, వారి సామాజిక రచనలు, ఆధ్యాత్మిక బోధనలు ముఖ్యంగా పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థుల ప్రయోజనం కోరుతూ.. వారి ఉజ్వల భవిష్యత్తు కోసం, ప్రతి విద్యార్థి ప్రయోజకుడిగా ఎదిగి, చదువుతో పాటు, సమాజ సేవలో భాగస్వాములై, మనం ఏర్పరచుకున్న మానవతా విలువలు పెంపొందించుకోవాలనే పలు ప్రధాన అంశాల మీద సెమినార్లు ఇస్తున్న సత్యం గౌడ్ నిస్వార్థ సేవలు ఆదర్శప్రాయమన్నారు. అనంతరం సత్యంగాడు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు సేవ దృక్పదాన్ని అలవర్చుకొని మానవ జన్మను సార్థకం చేసుకోవాలని సూచించారు. స్వలాభం సంతృప్తి ప్రధానం కాదని, సాటి మనిషి మేలుకోరడంలోనే మానవత్వం దాగి ఉందన్నారు. ప్రతి ఒక్కరు, మనం ఏర్పరచుకున్న విలువలు కాపాడుకుంటూ, విలువైన పౌరులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు, భక్తులు ప్రొఫెసర్లు డాక్టర్లు, కళాకారులు కవులు రచయితలు తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఇద్దరి కోసమే కల్కి చేశాను..




**మన వార్త** తెలుగు సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు కలిగిన హీరోలలో విజయ్ దేవరకొండ ఒకరు. ఈయన ఇప్పటివరకు ఎన్నో సినిమాలలో నటించి తనకంటూ టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒక మంచి గుర్తింపును సంపాదించుకున్నాడు. ఇకపోతే తాజాగా ఈ నటుడు రెబల్ స్టార్ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన కల్కి 2898 %ూణ% సినిమాలో ఓ చిన్న పాత్రలో నటించాడు. ఈయన ఈ సినిమాలో నటించింది చిన్న పాత్రలోనే అయినప్పటికి ఈ పాత్ర ద్వారా ఈ సినిమాకు మంచి క్రేజ్ వచ్చింది. ఇకపోతే తాజాగా విజయ్ దేవరకొండ పాత్రికేయులతో మాట్లాడాడు. అందులో భాగంగా ఈయన కల్కిసినిమా గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను చెప్పాడు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ ... కల్కిసినిమానాగ్ అశ్విన్ , ప్రభాస్ అన్న కోసమే చేశాను. కల్కి మూవీలో నేను చేసింది చిన్న పాత్ర అయినప్పటికీ దానికి జనాల నుండి మంచి రెస్పాన్స్ లభిస్తుంది. ఈ సినిమా అద్భుతమైన టాక్ ను తెచ్చుకొని సూపర్ సాలిడ్ కలెక్షన్లను వసూలు చేస్తుంది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంటుంది అని విజయ్ దేవరకొండ చెప్పుకొచ్చాడు. ఇకపోతే విజయ్ తన కెరియర్ ప్రారంభం అయిన సమయంలో నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాలో ఓ కీలకమైన పాత్రలో నటించాడు. ఈ మూవీ ద్వారా ఈయనకు మంచి గుర్తింపు లభించింది.

# కన్నప్పకు కవచం కానున్న కల్కి విజయం



**మన వార్త** మంచు విష్ణు హీరోగా భారీ స్థాయిలో తెరకెక్కుతున్న కన్నప్ప విడుదల తేదీ ఇంకా ఖరారు చేయకపోయినా ఈ ఏడాదిలోనే రిలీజ్ చేయాలని చూస్తున్నారు. క్యామియోనే అయినప్పటికి భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ డివోషనల్ గ్రాండియర్ కు ప్రభాస్ ఇమేజ్ పెద్ద ఎత్తున ఉత్తరాది రాష్ట్రాల్లో మార్కెట్ సృష్టిస్తుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఇటీవలే వచ్చిన కన్నప్ప టీజర్ మీద సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన కనిపించింది. కేవలం విష్ణుని మాత్రమే రివీల్ చేసి ప్రభాస్, అక్షయ్ కుమార్ తదితరులను చూపించకుండా తెలివిగా కట్ చేశారు. కొంత ట్రోలింగ్ జరగడం వేరే విషయం. కన్నప్పలో ప్రభాస్ మరీ తక్కువ లెన్త్ లో ఉండడని, కావల్సిన నిడివిలో అడగ్గానే నటించాడని లాంచ్ ఈవెంట్ లో విష్ణు చెప్పడం గుర్తే. కల్కి 2898 ఏడి సాధించిన విజయం డార్లింగ్ ఇమేజ్, బ్రాండ్ రెండింటిని ఇంకా పైకి తీసుకెళ్లింది. దీంతో ఈ సక్సెస్ ని కన్నప్పకు అనుకూలంగా వాడుకోవడం మీద మంచు టీమ్ దృష్టి పెట్టాలి. ముఖ్యంగా ప్రభాస్, మోహన్ లాల్ లాంటి స్టార్లు ఉన్నారనే విషయాన్ని ప్రమోషన్ల ద్వారా బలంగా రిజిస్టర్ చేయగలిగితే ఓపెనింగ్స్ కి ఎలాంటి లోటు ఉండదు. పైగా ఈవెంట్లకు వీళ్ళందరూ అతిథులుగా వస్తారు కాబట్టి దేశవ్యాప్తంగా మీడియా అటెన్షన్ ఉంటుంది. ఇప్పుడు కన్నప్ప చేయాల్సింది రిలీజ్ ని ఫిక్స్ చేసుకుని దానికి తగ్గట్టు సరైన పబ్లిసిటీ ప్లాన్ ని డిజైన్ చేసుకోవడం. సలార్, కల్కిలాగా చేయకపోయినా ఇబ్బందేమీ లేదనిఅనుకోవడానికి లేదు. ఎందుకంటే ఇది ప్రభాస్ మూవీ కాదు. మంచు విష్ణు సినిమా. ఇన్ని వందల కోట్లు ఖర్చు పెట్టినప్పుడు అది సరైన రీతిలో జనాలకు చేరేలా చూసుకోవాలి.

## రాజన్న ఆలయ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన కే వినోద్ రెడ్డి



**వేములవాడ, జులై1( మన వార్త ప్రతినిది )**రాజన్న ఆలయ ఈఓ గా బదిలీపై వచ్చిన కే వినోద్ రెడ్డి డిప్యూటీ కమిషనర్ రాజన్న దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం కళ్యాణ మండపంలో ఆలయ అర్చకులచే వేదోక్త ఆశీర్వచనం పొందిన తర్వాత ఈఓ కార్యాలయంలో ఇంచార్జి ఈఓగా బాధ్యతలు చేపట్టినారు. వారి వెంట ఈ ఈ రాజేష్, డి ఈ లు రఘునందన్, ఏఈఓ లు హరికిషన్,ప్రతాప నవీన్, బ్రాహ్మణ శ్రీనివాస్ ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు, నటరాజ్ , నాగుల మహేష్, ప్రోటాకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఈవో సిసి ఎడ్ల శివ సాయి, ఆలయ అధికారులు ఉన్నారు.

# అంతర్జాతీయ టీ20లకి వీడ్కోలు?



**మన వార్త** టీ20 వరల్డ్ కప్ 2024 టోర్నీ విజయంతో టీ20 ఫార్మాట్ నుంచి తప్పుకుంటున్నట్టుగా ప్రకటించారు భారత సీనియర్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ. అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్గా రోహిత్ శర్మ మొదటి స్థానంలో ఉండగా విరాట్ కోహ్లీ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. అయితే అంతర్జాతీయటీ20 సగటు, టీ20ల్లో అత్యధిక 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డుల విషయంలో విరాట్ కోహ్లీ టాప్ ప్లేస్ లో ఉన్నాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్తో టీ20ల్లో ప్లేస్ కోసం ఎదురుచూస్తున్న అభిషేక్ శర్మ, యశస్విజైస్వాల్, శుబ్మన్ గిల్ వంటి ప్లేయర్లకు మొత్తానికి లైన్ క్లియర్ అయ్యింది. వీరి రిటైర్మెంట్ తో జింబాబ్వే టూర్ నుంచి టీ20ల్లో కొత్త శకం మొదలు కానుంది. మరో షాకింగ్ విషయం ఏమిటంటే టీమిండియా సీనియర్ ఆల్రౌండర్ అయిన రవీంద్రజడేజా కూడా రిటైర్మెంట్ పలికాడు. మేటి ఆల్రౌండర్ అయిన రవీంద్రజడేజా రోహిత్, కోహ్లీ లాగే టీ20లకు బై బై చెప్పేశాడు. 2009 వ సంవత్సరంలో అంతర్జాతీయ ఆరంగ్రేటం చేసిన రవీంద్రజడేజా, వన్డే, టెస్టుల్లో మంచి ప్లేయర్గా ఎదిగాడు. అయితే అంతర్జాతీయ టీ20ల్లో మాత్రం జడేజా పర్ఫామెన్స్ అంతగా లేదు.. 14 ఏళ్ల టీ20 కెరీర్లో మొత్తం 74 మ్యాచులు ఆడిన రవీంద్రజడేజా కేవలం 21.46 సగటుతో 515 పరుగులు చేశాడు. కనీసం ఇందులో ఒక్క హాఫ్ సెంచరీ కూడా లేదు. బౌలింగ్లో అయితే మొత్తం 54 వికెట్లు తీశాడు. సౌతాఫ్రికాతో ఫైనల్ మ్యాచ్లో అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ ఇద్దరూ కూడా ధారాళంగా పరుగులు ఇస్తున్నా.. రవీంద్ర జడేజాకి మాత్రం బౌలింగ్ ఇచ్చేందుకు ధైర్యం చేయలేదు కెప్టెన్ రోహిత్ శర్మ. అందరి కంటే ఆలస్యంగా బౌలింగ్కి వచ్చిన రవీంద్రజడేజా ఒకే ఓవర్ వేసి ఏకంగా 12 పరుగులు ఇచ్చాడు. జడేజాకి కనుక మరో ఓవర్ ఇచ్చి ఉంటే, టీమిండియా చేతుల్లో నుంచి మ్యాచ్ చేజారిపోయే అవకాశం ఉండేదని కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# క్షమాపణలు చెప్పిన సమంత..?



**మన వార్త** సాధారణంగా సెలబ్రిటీలు ఏదైనా యాడ్స్ చేశారంటే చాలు అభిమానులు తెగ వాటిని ఉపయోగిస్తూ ఉంటారు.. అయితే యాడ్స్ చేసేటప్పుడు సెలబ్రిటీలు మేమే వాడుతున్నాం అన్నట్టుగా తెలియజేస్తూ ఉంటారు. నిజంగానే వాడుతుంటారంటే అలాంటిదేమీ లేదని కూడా చెప్పవచ్చు.. కేవలం డబ్బులు తీసుకుంటారు తామే వాడుతున్నాం అన్నట్లుగా నటిస్తూ ఉంటారు. అయితే గతంలో ఇవన్నీ బాగానే ఉండేవి.. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో చెడు వ్యాసనాలకు సంబంధించి, ప్రజలకు ఏదైనా హాని కలిగించేటువంటి వాటిని ప్రమోట్ చేస్తే కేసులు వంటివి అవుతూ ఉన్నాయి. సోషల్ మీడియా యుగం అయినప్పటికీ ఇప్పుడు ఇలాంటి వాటిపైన ఎక్కువగా ప్రశ్నిస్తూ ఉన్నారు.. దీంతో ఇలాంటి ఒక ప్రశ్నకే హీరోయిన్సమంత క్షమాపణలు చెప్పడం కూడా జరిగింది. గతంలో తెలియక తప్పులు చేసే క్షమించండి.. సమంత ఒక నెటిజన్ ప్రశ్నకు సమాధానాన్ని తెలిపింది.. గతంలో తాను తప్పులు చేసిన మాట నిజమే.. కానీ అవి తెలిసి చేసినవి కాదు.. వాటి గురించి తెలిశాక ఆ ట్రాన్స్ ప్రమోషన్లను సైతం ఆపేశానని తెలిపింది. ప్రస్తుతం తాను ఏదైతే చేస్తున్నదో వాటిని మాత్రమే ప్రమోట్ చేస్తున్నానంటూ సమంత వెల్లడించింది. ఆరోగ్యానికి హానికరమైన బ్రాండ్లను సైతం ఎందుకు ప్రమోట్ చేశారంటూ సోషల్ మీడియాలో ఒక నెటిజన్ అడిగినటువంటి ప్రశ్నకు సమాధానంగా.. సమంత ఈ క్షమాపణలను తెలియజేసిందట.. అయితే సమంత గతంలో చేసిన ఒక యాడ్ గురించి ఇలా చెప్పినట్లుగా తెలుస్తోంది.

# ఎవడి కోసం తగ్గాలి?



**మన వార్త** ఎవడి కోసం తగ్గాలి?హీరో అల్లరి నరేష్ తాజాగా నటిస్తున్న చిత్రం 'బచ్చల మల్లి'. ఆదివారం ఆయన బర్త్డే సందర్భంగా మేకర్స్ హీరో ఇంటెన్స్ క్యారెక్టర్ని పరిచయం చేస్తూ ఒక స్పెషల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ చిత్రానికి 'సోలో బ్రతుకే సో బెటర్' ఫేమ్ సుబ్బు మంగదేవి దర్శకత్వం వహిస్తున్నారు. 'సామజవరగమన, ఊరు పేరు భైరవకోన' వంటి బ్లాక్బస్టర్లను అందించిన హాస్య మూవీస్ బ్యానర్పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మిస్తున్నారు. హీరో ఇంటి దగ్గర లౌడ్స్పీకర్లో భగవద్గీత ప్లే చేయడంతో గ్లింప్స్ ఓపెన్ అవుతుంది. అది హీరో నిద్రకు భంగం కలిగిస్తుందని దానిని ఫెరోషియస్గా రిమూవ్ చేస్తాడు. తర్వాత లోకల్ బార్లో స్టైల్గా ఆల్కహాల్ సేవించి, అక్కడ ఉన్న గూండాలతో ఫైట్ చేసిన ఎపిసోడ్ అదిరిపోయింది. 'ఏరు ఎవడి కోసం తగ్గాలి.. ఎందుకు తగ్గాలి' అంటూ అల్లరి నరేష్ చెప్పిన పవర్ ఫుల్ డైలాగ్ క్యారెక్టర్ మొండి వైఖరిని డిఫైన్ చేసింది. అల్లరి నరేష్ సరసన అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి కథ, సంభాషణలు సుబ్బు స్వయంగా అందించగా, విప్పర్తి మధు స్క్రీన్ప్లే, ఎడిషనల్ స్క్రీన్ప్లే విశ్వనేత్ర సమకూరుస్తున్నారు. ఈ సినిమాను సెప్టెంబర్లో విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి సంగీతం– విశాల్ చంద్రశేఖర్, డీవోపీ– రిచర్డ్ ఎం.నాథన్, ఎడిటింగ్– ఛోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైన్– బ్రహ్మ కడలి.

# జమ్మికుంట రైస్ మిల్లులో

## టాస్క్ ఫోర్స్, సివిల్ సప్లై అధికారుల తనిఖీలు



**జమ్మికుంట, జూన్1( మన వార్త ప్రతినిధి )** జమ్మికుంట పట్టణంలో భాగంగా సప్తగిరి రైస్ ఇండస్ట్రీస్లో కరీంనగర్, జగిత్యాల జిల్లాలకు చెందిన టాస్క్ ఫోర్స్, సివిల్ సప్లై అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. సప్తగిరి రైస్ మిల్లుకు గడిచిన 2 సంవత్సరాలకు గాను 1200 లారీల సిఎంఆర్ దిగుమతి చేసుకోగా, వీటికి సంబంధించి తనిఖీలలో 106 లారీల వరి ధాన్యం తక్కువగా వచ్చినట్లు టాస్క్ ఫోర్స్ అధికారి అనిల్ కుమార్, సివిల్ సప్లై డిఎం హాతిరాం లు తెలిపారు. లోటు ఉన్న వరి ధాన్యం విలువ సుమారు 2కోట్లకు వరకు ఉంటుందని, మిల్లు రన్నింగ్ లోనే ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. మిల్లు యజమాని మరో రానున్న మూడు మాసాల్లో పూర్తిస్థాయిలో 106 లారీల వరి ధాన్యం కు సంబంధించి ఏసికె ల బియ్యం ను చెల్లిస్తానని లికిత పూర్వకంగా రాసి ఇవ్వడంతో అధికారులు అంగీకరించినట్లు తెలిపారు. ఈ దాడులలో జమ్మికుంట తహాశీల్దార్ విజయ, జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి, సివిల్ సప్లై, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# యూరిక్ యాసిడ్ ఎందుకు వస్తుంది?



**మన వార్త** వయస్సు 30 సంవత్సరాల కంటే తక్కువ ఉండి మీ చేతులు, కాళ్ళ నొప్పితో బాధపడుతున్నారా? వేళ్లు లేదా మణికట్టులో విపరీతమైన నొప్పి ఉంటుందా? సాధారణ నొప్పిని విస్మరించవద్దు. యురిక్ యాసిడ్ సమస్యలు కూడా చిన్న వయసులోనే రావచ్చు. ప్యూరిన్ అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తినడం వల్ల శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరుగుతుంది. ఫలితంగా, ఇది వివిధ కీళ్ళు, ఆర్థరైటిస్లో నొప్పిని కలిగిస్తుంది. కిడ్నీలు కూడా పాడవుతాయి. శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడానికి చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. అనేక ప్యూరిన్–రిచ్ కూరగాయలు దూరంగా ఉండాలి. అనేక ఇతర టెంప్టింగ్ ఆహారాలు దూరంగా ఉండాలి. మీకు యూరిక్ యాసిడ్ సమస్య ఉంటే, మీరు పప్పులు, అనేక కూరగాయలను తినకూడదు. ఫలితంగా, చాలామంది చేపలు, మాంసం, గుడ్లు మొగ్గు చూపుతారు. కానీ, రెడ్ మీట్ యూరిక్ యాసిడ్ సమస్యలను పెంచుతుంది. ముక్కలు చేసిన మాంసాన్ని కూడా నివారించండి. సోయాబీన్స్లో ప్రోటీన్, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ సోయాబీన్స్ తినాలని నిపుణులు సూచిస్తున్నారు. కానీ, యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడేవారు సోయాబీన్స్ తినకూడదు. అన్ని సోయా ఉత్పత్తులకు దూరంగా ఉండాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. యూరిక్ యాసిడ్ సమస్య కూడా అధికంగా మద్యం సేవించకూడదు. ఆల్కహాల్ యూరిక్ యాసిడ్ సమస్యలను పెంచుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిలను అదుపులో ఉంచుకోవడానికి అనేక ఆహారాలకు దూరంగా ఉండటం ముఖ్యం కాబట్టి, నిమ్మ, పుల్లని పెరుగు, పచ్చిమిర్చి, పసుపు వంటి ఆమ్ల ఆహారాలు యూరిక్ యాసిడ్ను అదుపులో ఉంచుతాయి. మీకు యూరిక్ యాసిడ్ సమస్యలు ఉంటే సోడా లాంటి శీతల పానీయాలను నివారించండి. ఇందులో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి. కానీ ఫ్రక్టోజ్ ఎక్కువగా ఉంటుంది. ఫలితంగా శీతల పానీయాలు లేదా సోడా ఎక్కువగా తాగడం వల్ల యూరిక్ యాసిడ్ సమస్య పెరుగుతుంది.